andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.9 కనిష్ఠం 25.2



నిర్మల్

జిల్లా వార్తలు

8

శుక్రవారం 3 మే 2024

బీఆర్ఎస్‌కు పుజారం రాజీనామా



పుజారం మహేష్

దిలావర్‌పూర్, మే 2 : జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, కాల్వ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పుజారం మహేష్ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వా నికి, విద్యార్థి విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాజీనామా పత్రాన్ని పంపించారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు.

సర్కారు బడులకు మహర్దశ



- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా తాగునీరు, కరెంటు, మరుగుదొడ్ల సౌకర్యం
- జిల్లాలో 672 పాఠశాలల ఎంపిక
- ఐదు శాఖలకు పనుల అప్పగింత
- ఇప్పటికే మొదలైన పనులు
- అడ్వాన్స్ కింద 25శాతం చెల్లింపులు

నిర్మల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టబోతోంది. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో పెద్దమొత్తంలో నిధులను మంజూరు చేస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, కరెంటు సౌకర్యం వంటి పనులతో పాటు బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించనున్నారు. ఈ పనులు చేపట్టేందుకు ఇప్పటికే కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగానే జిల్లాలో మొత్తం 672 ప్రభుత్వ పాఠశాలలను ఈ పథకం కింద ఎంపిక చేశారు. దీని కోసం గానూ రూ.23.20 కోట్లతో మొదటిదఫా కింద పనులు చేపడుతున్నారు. కాగా బడులు తెరిచే వరకు ఈ పనులన్నింటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను ఖరారు చేశారు. దీని కోసం గానూ ఐదు శాఖలకు పనులు చేపట్టే బాధ్యతలను అప్పగించారు. ఒక్కొ



తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు

శాఖకు కొన్నికొన్ని బడులను కేటాయించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ, డీఆర్డీఏ, మున్సిపాలిటీలకు ఈ పనులను చేపట్టనున్నారు. అయితే మొదటిదఫా కింద 25శాతం నిధులను సంబంధిత పాఠశాలల హెడ్‌మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌ల (వీఓ) ఖాతాల్లో నిధులను కలెక్టర్ జమ చేశారు. ఈ నిధులతో తాగునీటి సౌకర్యం, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, మూత్రశాలల మరమ్మతుల పనులు చేపట్టనున్నారు. మొత్తం 25శాతం అడ్వాన్స్ కింద 672 పాఠశాలలకు రూ. 3,94 కోట్లను విడుదల చేశారు. ఈ నిధులు ఇప్పటికే జమైన కారణంగా పాఠశాలల్లో పనులు మొదలయ్యాయి. ఈ పనుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు కలగనున్నాయి. దీంతో విద్యార్థుల నమోదు, హాజరుశాతం పెరిగే అవకాశాలు ఉండడమే కాకుండా విద్యార్థులు తాగునీటికి, మరుగుదొడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందంటున్నారు. కాగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని తాగునీటి సౌకర్యాన్ని ఆధునిక పద్ధతుల్లో చేపడుతున్నారు. మొత్తానికి దశాబ్దాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువవ్వడంతో ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, మూత్రశాలల సౌకర్యం లేక బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురి కావడమే కాకుండా సక్రమంగా పాఠశాలలకు హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై సీరియస్‌గా దృష్టి సారించి సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతుండడంతో ఇక సర్కారు పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడనున్నాయి.



పాఠశాలలో నీటి కుళాయిలు ఏర్పాటు చేసిన దృశ్యం

శాఖల వారీగా పనుల విభజన

కాగా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ పనులన్నింటిని ఐదు శాఖలకు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖతో పాటు రోడ్లు భవనాలశాఖ, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, డీఆర్డీఏ, మున్సిపాలిటీలకు పనుల బాధ్యతలను అప్పగించారు. ఎండను సైతం లెక్క చేయకుండా ఈ ఐదు శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాఠశాలల్లో పనుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటున్నారు. కాగా ప్రతీరోజూ పనులకు సంబంధించిన ప్రగతి నివేదికలను కలెక్టర్‌కు అందజేయాల్సి ఉండడంతో అధికారులంతా ఇటువైపు సీరియస్‌గా దృష్టి సారిస్తున్నారు. మొత్తం రూ.23.20 కోట్లతో పనులు చేపట్టగా 25శాతం అడ్వాన్స్ కింద 672 పాఠశాలలకు రూ. 3,94 కోట్లను ఖాతాల్లో జమ చేశారు. పంచాయతీరాజ్ శాఖకు 13 మండలాలను అప్పగించారు. ఈ మండలాల్లోని 431 పాఠశాలలకు రూ. 10 కోట్లను కేటాయించారు. అలాగే ఆర్‌అండ్‌బి శాఖకు రెండు మండలాలను కేటాయించడమే కాకుండా ఈ మండలాల్లోని 50 పాఠశాలలకు రూ. 1.59 కోట్లను కేటాయించారు. టీఎస్ఈడబ్ల్యూఐడీసీ శాఖకు మూడు మండలాల్లోని 150 పాఠశాలల పనుల పర్యవేక్షణను విభజించారు. దీని కోసం గానూ రూ.3.25 కోట్లతో పనులు చేపడుతున్నారు. అలాగే నిర్మల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 34 పాఠశాలల కోసం రూ. 1.20 కోట్లను కేటాయించారు. ఈ నిధులతో పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు.

ఆధునిక హంగులతో..

ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను తీర్చడమే కాకుండా వారి నమోదు, హాజరుశాతం పెంచేందుకోసం అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే సర్కారు బడులపై దృష్టి కేంద్రీకరించింది. దీనికి అనుగుణంగా చాలా ఏళ్ల నుంచి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతనివ్వాలని తలపెట్టింది. ఇందులో భాగంగానే తాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుద్దీకరణ లాంటి పనులకు మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. దీని కోసం గానూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లను నిర్మించనున్నారు. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లకు ఆధునిక హంగులను సమకూర్చనున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లలో టైల్స్ బిగించడం అలాగే అవసరమైన చోట్ల వెస్టర్న్ పద్ధతుల్లో కూడా మరుగుదొడ్ల సౌకర్యాన్ని సమకూర్చనున్నారు. బాలికలు, బాలురకు వేరువేరుగా మూత్రశాలల సౌకర్యం కల్పించనున్నారు. అలాగే తాగునీటి సౌకర్యానికి ప్రాధాన్యత కల్పించబోతున్నారు. దీని కోసం గానూ అన్ని పాఠశాలల్లో బోరుబావులకు, నీటిట్యాంకులకు మరమ్మతులు చేస్తున్నారు విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందే విధంగా చర్యలు చేపడుతున్నారు.

పెరగనున్న హాజరు శాతం

కాగా ప్రభుత్వం పెద్దమొత్తం నిధులతో చేపడుతున్న తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుద్దీకరణ లాంటి సమస్యల మరమత్తుల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతమే కాకుండా విద్యార్థుల నమోదుసంఖ్య కూడా పెరిగే అవకాశాలున్నాయని అంటున్నారు. గత ప్రభుత్వం మనఊరు - మనబడి కింద చేపట్టిన పనులపై ఆరోపణలు రావడం అలాగే ఆ పనుల కారణంగా పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో పాటు నిధులు అరకొరగా విడుదల కావడంతో ఆ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీని కారణంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అలాంటి వ్యవహారాలు పునరావృతం కాకుండా ప్రాథమిక సౌకర్యాలపై దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్‌లకు నిధులతో పాటు సంపూర్ణ అధికారాలు కల్పించింది. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట స్థానిక డ్వాక్రా సంఘాలకు పాఠశాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడమే కాకుండా కనీస సౌకర్యాల కల్పన బాధ్యతలను అప్పగించింది. దీంతో జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, మూత్రశాలల కోసం అవసరమయ్యే పాఠశాలలను ఎంపిక చేశారు. దీని కోసం గానూ ఆయన మొదట 25 శాతం నిదులను సైతం విడుదల చేశారు. బడులు తెరిచే నాటికి పనులు పూర్తయ్యేట్లు పక్కా ప్రణాళిక రూపొందించారు.



ప్రభుత్వ పాఠశాలలో ఫ్లోరింగ్ పనులు చేస్తున్న దృశ్యం

సీఎం రేవంత్‌తో మాజీ మంత్రి అల్లోల భేటీ

- అనుచరులకు సీఎంతో కండువాలు
- రేవంత్‌ను సన్మానించిన మాజీ మంత్రి



సీఎంతో మాజీ మంత్రి అల్లోల

నిర్మల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇంద్రకరణ్‌రెడ్డి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి ఆధ్వర్యంలో చేరిన తర్వాత అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సీఎం రేవంత్‌ను కలుసుకున్నారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులతో కలిసి వెళ్లిన ఇంద్రకరణ్‌రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలపడంతో పాటు భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం నిర్మల్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లిన అల్లోల ముఖ్య అనుచరులు పలువురు ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు కప్పించారు.

ఇంద్రకరణ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నిర్మల్ కల్చరల్, మే 2 : మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పలువురు నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌదాని భూమన్న యాదవ్, అమరవేణి నర్సాగౌడ్, అనుముల భాస్కర్ ఐకేరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు


సీఎంను కలిసిన నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం

సారంగాపూర్, మే 2 : సారంగాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీగా షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవ్‌రావులతో పాటు ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న సాంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో సదరు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం తగిన పార్టీని వెతుక్కుంటున్నట్లు పేర్కొంటున్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండడంతో ఆయా పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నూతనోత్తేజాన్ని సంచరించుకుంటుందని పలువురు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ చైర్మన్



దిలావర్‌పూర్, మే 2 : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సుగుణ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించినట్లు పీవీ రమణారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పూర్వవైభవానికి కృషి చేస్తానని రమణారెడ్డి తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ

నిర్మల్ కల్చరల్, మే 2 : పార్లమెంట్ ఎన్నికలను ఈ నెల 13న ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీష్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన ఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు రాకుండా పూర్తికి ఆదేశించారు. జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, ఓటరు గుర్తింపు పత్రాలపంపిణీ, పోలింగ్‌కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, వెబ్‌కాస్టింగ్ తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసు బందోబస్తు వివరాలను తెలుసుకున్నారు. వందశాతం వెబ్‌కాస్టింగ్ చేయాలని, ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ సమాధానమిస్తూ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వంద శాతం వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సిబ్బందికి రెండోవిడత అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పోలీసుశాఖ సమన్వయంతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్పీ జానకిషర్మిల మాట్లాడుతూ... జిల్లాలో 48 సమస్యాత్మక కేంద్రాలు గుర్తించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పిస్తున్నామని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్‌వో భుజంగరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి



సబ్‌స్టేషన్‌లో విద్యుత్ నిర్వహణ తీరును పర్యవేక్షిస్తున్న టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు, సీఈ కన్‌స్ట్రక్షన్స్ కే.ఎన్. గుట్టలు



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు, సీఈ కన్‌స్ట్రక్షన్స్ కే.ఎన్. గుట్టలు

భైంసా, మే 02 ; వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు, సీఈ కన్‌స్ట్రక్షన్స్ కే.ఎన్. గుట్టలు భైంసా డివిజన్ ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. గురువారం టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారుల బృందం భైంసాలో పర్యటించి పట్టణ ఆర్టీవో చెక్‌పోస్టు సమీపంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. వినియోగదారులకు అందిస్తున్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను, సబ్‌స్టేషన్ నిర్వహణ వ్యవస్థను పర్యవేక్షించారు. భైంసా డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీఈ ఆదిత్యలను సబ్‌డివిజన్ పరిధిలోని సబ్‌స్టేషన్లు, విద్యుత్తు సరఫరా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు, కన్‌స్ట్రక్షన్స్ కే.ఎన్. గుట్టలు డివిజన్ విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.

అత్యవసర పరిస్థితులు మినహా మిగతా సమయమంతా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు సబ్ స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లకు అవసరమైన మరమ్మతులు నిర్వహించుకోవాలని సూచించారు. మరమ్మతులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఉన్నతాధికారులకు నివేదించి త్వరతగతిన పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందులో ఎస్ఈ జేఆర్ చౌహాన్, అధికారులు ఉన్నారు.

బీడీ కార్మికుల వేతనాలు పెంచాలి



నోటీస్ అందజేస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, మే 2 : బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికుల వేతనాలను పెంచాలని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. గురువారం యజమానుల సంఘానికి డిమాండ్ నోటీస్ అందజేసింది. ప్రస్తుతం పొందుతున్న వేతనాలపై 50 శాతం కూలీలు పెంచాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజులపేట్ బీడీ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ధర్మేంద్రలకు నోటీసులు ఇచ్చారు. తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో 7 లక్షల మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కనీస వేతన ఒప్పందం ఏప్రిల్‌తో ముగిసిందన్నారు. నాసిరకం తునికాకు ఇచ్చి నాణ్యమైన బీడీలు తీసుకురావాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. దోపిడీ పద్ధతి మానుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, జాప్యం చేస్తే మెరుపు సమ్మె చేస్తామని హెచ్చరిక చేశారు. నాయకులు ఎం. నరేందర్, కే. రాజన్న, రాజేశ్వర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జిల్లాలో ఈ నెల 31 వరకు పోలీసుయాక్ట్ 30 అమలు



ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ కల్చరల్, మే 2 : జిల్లాలో ఈ నెల 31 వరకు శాంతిభద్రతల దృష్ట్యా పోలీసుయాక్ట్ 30 అమలు చేస్తున్నట్లు ఎస్పీ జానకిషర్మిల తెలిపారు. గురువారం ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తే అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించరాదన్నారు. మారణాయుధాలు ధరించి సంచరించరాదని, ప్రేలుడు పదార్థాలు కలిగి ఉండరాదని పేర్కొన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు ఉపయోగించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిఒంచిన వారిపై చట్టరీత్యా చర్యలుంటాయని హెచ్చరించారు.

జిల్లాలో 42.6 డిగ్రీల ఉష్ణోగ్రత

నిర్మల్ కల్చరల్, మే 2 : జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. గురువారం 42.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం మరో రెండు రోజులు ఎండలు మెండుగా ఉండనున్నట్లు తెలిపారు. బుధవారం 45.6 డిగ్రీలు నమోదు కాగా మరో రెండు రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయన్నారు. ప్రజలు ఎండల పట్ల జాగ్రత్తలు పాటించి వడదెబ్బకు గురికాకుండా ఉండాలన్నారు.

నేడు సీతక్క పర్యటన

సారంగాపూర్, మే 2 : మండలంలోని ఆలూర్, బీరవెల్లి, చించోలి(ఎం) గ్రామాల్లో గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ పంచాయతీరాజ్ మంత్రి సీతక్క శుక్రవారం ఉదయం 7 గంటలకు ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

'పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి'

కుంటాల, మే, 2 : బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పడకంటి రమాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రం కుంటాలలో బూత్ స్థాయి కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపుకోసం ప్రతి కార్యకర్త రాత్రింబవళ్లు కృషి చేయాలని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీకి రాజీనామా.. బీఆర్‌ఎస్‌లో చేరిక

దిలావర్‌పూర్, మే 2 : తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, బీజేపీ నాయకుడు జాన్‌సత్య బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టడం తనకు నచ్చకపోవడంతోనే బీజేపీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, రాబోయే కాలంలో బీఆర్‌ఎస్‌దే భవిష్యత్ అని పేర్కొన్నారు. కాగా బీఆర్‌ఎస్ సీనియర్ నేత, డా.సుభాష్‌రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరినట్లు జాన్ సత్య ప్రకటించారు.

శిక్షణకు గైర్హాజరైన 75 మందికి షోకాజ్ నోటీసులు

నిర్మల్ కల్చరల్, మే 2 : జిల్లాలో రెండో విడత ఎన్నికల శిక్షణకు గైర్హాజరైన 75 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముథోల్, ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాలకు చెందిన పీవోలు, ఏపీవోలకు ఆర్డీవో సంబంధిత అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. శిక్షణకు హాజరు కాకుంటే ఎన్నికల నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నర్సాపూర్ (జి)లో బీఆర్‌ఎస్ ఖాళీ

నర్సాపూర్(జి), మే 2 : నర్సాపూర్(జి) మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయ్యింది. ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్లిన జెడ్‌పీటీసీ అర్గుమీది రామయ్య, మాజీ సర్పంచ్ అర్గుమీది రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సట్ల సాయేందర్, ముఖ్య నాయకులు బర్కుంట గంగారాం, బర్కుంట సాగర్, కోఆప్షన్ సభ్యులు షసీఉద్దీన్, మజర్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సిర్పూర్(టి)లో చోరీ

సిర్పూర్(టి), మే 2: ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని పేట్‌మహిళా కాలనీకి చెందిన అబ్దుల్ అస్లం ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. గతనెల 19న తన సోదరి కూతు రి వివాహానికి కుటుంబ సమే తంగా వెళ్లారు. ఇది గమనించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తిరిగివచ్చిన అస్లం ఇంట్లోని బీరువా పగులగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఏఎస్సై రాములు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. 21 తులాల వెండి, తులం బంగారం, రూ.11వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



దొంగలు పగుల గొట్టిన బీరువా

నిర్మల్ జిల్లా విద్యాధికారిని సన్మానించిన డీటీఎఫ్



నిర్మల్ డీఈవోను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, మే 2 : పదవ తరగతి ఫలితాల్లో జిల్లారాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా డీటీఎఫ్ నాయకులు డీఈవో రవీందర్‌రెడ్డిని గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రచారి, దత్త్రాత్రి, వేణు గోపాల్, దళితానంద్, చంద్రనాగకాంత్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

కెరమెరి, మే 2: ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో గురువారం బీజేపీ కార్యాల యాన్ని ఆపార్టీ నాయకులు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌నాయక్, వేణు గోపాల్, ఉత్తం నాయక్, శ్రీకాంత్, తుకారాం, రవినాయక్, లాల్‌సింగ్, రాం కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన నాయకులు

వాంకిడి, మే 2: ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో గురువారం జరిగిన సీఎం సభకు వాంకిడి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లినవారిలో పార్టీ మండలాధ్యక్షుడు నారాయణ, ప్రశాంత్, తదిత రులు ఉన్నారు.

'సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే'

బెజ్జూరు, మే 2: సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేనని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని కాంగ్రెస్, ఇతర పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో పలువురు చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


ఆసిఫాబాద్‌లో సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

బీజేపీకి ఓటేస్తే.. రిజర్వేషన్లు పోయినట్టే

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర
- జనాభా గణన చేయకపోవడమే ఇందుకు నిదర్శనం
- ఎన్నికల్లో కర్రు కాల్చి బీజేపీకి వాతలు పెట్టాలి
- పదేళ్ల పాలనలో దోపిడీకి తెరలేపిన బీఆర్ఎస్
- హామీలిచ్చాం.. వందరోజుల్లో అమలు చేశాం..
- లక్ష ఓట్ల మెజార్టీతో సుగుణక్కను గెలిపించాలి
- ఆసిఫాబాద్ జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్ మే 2: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని దీన్ని తిప్పికొట్టేందుకు అంతా సన్నద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో ఏర్పాటు చేసిన జనజాతర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీకి ఓటేస్తే మీ రిజర్వేషన్లు పో యినట్టేనని పేర్కొన్నారు. అంతా అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రతి పది సంవత్సరాల కొకసారి జనాభా గణన చేసిందన్నారు.

ఈ గణన చేయటంతో నిరుపేదలు, కులాల వారీగా రిజర్వేషన్ల లెక్కలు తేలే అవకాశాలుండేవన్నారు.2021లో జనగణన చేయాల్సిన బీజేపీ ప్రభుత్వం జనాభా గణన చేయక పోవటమే ఇందుకు నిదర్శన మన్నారు. దీన్ని బట్టి పరిశీలిస్తే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు పక్కాగా ప్రణాళికలు పన్నినట్టు తెలుస్తోందన్నారు. ఈ విషయాలను తాను ప్రస్తావిస్తే తనపై ఢిల్లీ పోలీసులతో కేసులు పెట్టించిందన్నారు. పోరాటాల గడ్డ ఆదిలాబాద్ ప్రజల అండతో ఢిల్లీ సుల్తాన్‌లను ఎదుర్కొంటానన్నారు. తెలంగాణ ప్రాంతానికి కేంద్రం ఏమీ ఇచ్చిందని ప్రశ్నించారు. అలాగే పీఎం మోదీ ఏం చేశారని ఎద్దేవా చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ ఇచ్చిందా..? సిమెంటు ఫ్యాక్టరీని తెరిపించిందా..? కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందా..? బయ్యారం ఉక్కు కర్మాగారం సమస్య పరిష్కరించిందా..? అంటూ సభీకులను ప్రశ్నిస్తూ తనదైన శైలిలో గాడిద గుడ్డు ఇచ్చిందంటూ అందరిచే అన్పించారు. అదే తాము రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేసినట్టు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500గ్యాస్ సబ్సిడీ కల్పించినట్టు వివరించారు. 30 వేల నిరుద్యోగులకు ఉద్యోలిచ్చినట్టు పేర్కొన్నారు. 22,500 కోట్లతో 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే నిరుపేదల పార్టీని అని అన్నారు. తనను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చర్లపల్లి జైలుకు పంపినా భయపడ లేదని, ఇప్పుడు కేంద్రం తన పై ఢిల్లీ పోలీసులతో కేసులు పెడితే ఈ రేవంత్‌రెడ్డి భయ పడుతాడా..? అని పేర్కొనటంతో సభలో చప్పట్లు మోగాయి. ఈ ప్రాంతంపై తనకెంతో అభిమానం ఉంద న్నారు. కుమరం భీం, రాంజీ గోండ్ స్ఫూర్తిగా ఆదివాసీ బిడ్డలు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. గోండ్‌లు, లంబా డాలు తమ హక్కుల కోసం పోరాడితే అటు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభు త్వం వారి సమస్యను పరిష్కరించేలేదన్నారు. తాను ఇంద్ర వెల్లి వేదికగానే తొలిసారి ఎన్నికల శంఖారావం పూ రించినట్టు తెలిపారు. సీఎం హోదాలో మళ్లీ ఇంద్రవెల్లికి వచ్చి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తొలి సంతకం చేసినట్టు తెలిపారు. అలాగే అమరవీరుల కుటుంబాలకు ఇండ్లను మంజూరు చేశామన్నారు. ఏ పార్టీ ఇప్పటివరకు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజక వర్గానికి మహిళ అభ్యర్థిని కేటాయించ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈసారి గిరిజనబిడ్డకు అవకాశం ఇచ్చిందన్నారు. సుగుణక్కకు ఈ ప్రాంతంపై ఎంతో అవగాహన ఉందని, ప్రజల కష్టాలపై పోరాడే సత్తా ఉందన్నారు. ఎన్నికల్లో సుగుణక్కను లక్ష మెజార్టీతో గెల్పించాలని కోరారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ బీజేపీ పేదల పార్టీ కాదని దోపిడి పార్టీ అని అన్నారు. రాజ్యాం గాన్ని మారుస్తామని కేంద్రం యోచిస్తోందని, దీన్ని తిప్పికొట్టాలన్నారు. ఉమ్మడి జిల్లాలో నెలకొన్న సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ రైతు రుణ మాఫీని ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని రైతు బంధును దశల వారీగా ఇస్తామన్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటల్లో ఐదు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి టికెట్ ఇచ్చిందని కొంగుచాటి అడుగుతున్నా తనకు ఒక సారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, జడ్పీ ఇన్‌చార్జీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కేంద్ర మాజీమంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్యే కోనప్ప, మాజీ ఎమ్మెల్సీలు పురాణం సతీష్, రాములు నాయక్, మాజీ జడ్పీచైర్మన్ గణపతి, పీసీసీ కార్యదర్శి సత్తు మల్లేష్, రావి శ్రీనివాస్, శ్యాంనాయక్, నరేష్ జాదవ్ పాల్గొన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి సీతక్క

సీఎం సభ సక్సెస్

- ఎండ వేడి ఉన్నా.. తగ్గని జనం
- ఆసిఫాబాద్ పట్టణమంతా కాంగ్రెస్ మయం



(ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్): పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఆసిఫాబాద్ ప్రేమల గార్డెన్ సమీపంలో ఏర్పాటు జనజాతర బహిరంగ సభ సక్సెస్ అయింది. ఉదయం నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ వాహనాల్లో ఆసిఫాబాద్‌కు చేరుకున్నారు. ప్రేమల గార్డెన్ సమీపంలోకి ఆటోలు, బైక్‌లు, ఇతర వాహనాలను నిలుపకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఒకవైపు ఎండ తీవ్రత ఉన్నా సభ పూర్తిగా సక్సెస్ చేసేందుకు కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి. ఎండ వేడిమి తట్టుకునేందుకు కూలర్లను ఏర్పాటు చేశారు. అలాగే ప్రతికౌంటర్ వద్ద డ్రమ్ముల్లో తాగునీటి వసతి కల్పించారు. పాస్‌లున్న వారికి కేటాయించిన కౌంటర్‌కు చేరేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చారు.

ఆసిఫాబాద్ సీఎం సభ సైడ్ లైట్స్

- సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4.12గంటలకు హెలిక్యాప్టర్ ద్వారా ఆసిఫాబాద్‌కు చేరుకున్నారు.
- 4.22 గంటలకు సభాస్థలికి చేరుకోగా, సభికులు నిల్చోని అభివాదం తెలుపుతూ కేకలు వేశారు.
- 4.38 గంటల నుంచి 5.05 గంటల వరకు 27 నిమిషాల పాటు సీఎం ప్రసంగించారు
- సీఎం ప్రసంగం ముందు మూడురంగుల జెండా అంటూ పాటపెట్టడంతో యువకులు కేరింతలు కొట్టారు
- వేదికపైనే స్థానిక నాయకులతో సీఎం మాట్లాడారు
- సభా వేదికలో తాగునీటి కోసం జనం ఇబ్బందులు పడుతున్నారని పదే పదే మైక్‌లో నాయకులు చెప్పారు
- సీఎం రేవంత్‌రెడ్డికి మహారాష్ట్ర వాసులు ధరిం చే టోపిని పెట్టారు
- మంత్రి సీతక్క మాట్లాడాలని చెప్పగానే పెద్దఎత్తున కేరింతలు కొట్టారు
- అభ్యర్థి ఆత్రం సుగుణ తాను కొంగుచాచి ఓట్లు అడుగుతున్నాని గ్యాలరీ వద్దకు వచ్చింది.
- వీఐపీ గ్యాలరీలోకి గుర్తింపు కార్డులు లేని వారి ని కూడా అనుమతించాలని పదేపదే నాయ కులు మైక్‌లో ప్రకటించారు
- ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ సీఎంను చూసేందుకు జనాలు ఎగబడ్డారు
- సీఎం తన ప్రసంగంలో లక్షా... పక్కా...ఓట్ల మెజా ర్టీ అంటూ పలుమార్లు సభీకులచే అన్పించారు.
- వాటర్ వ్యాన్‌ను పోలీసులు అపారంటూ వెం టనే వదిలేయాలని మైక్‌లో నాయకులు ప్రక టించారు.
- సభాస్థలి వద్దకు పోలీసులు వాహనాలను అనుమతించలేదు
- సీఎం ప్రసంగంలో కేంద్రం చేసింది ఏమీలేదని గాడిద గుడ్డు అంటూ రెండు బొమ్మలు చూపిస్తూ ఎద్దేవా చేశారు.

మాజీ ఎమ్మెల్సీతో సీఎం మంతనాలు

ఆసిఫాబాద్ రూరల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌తో మంతనాలు జరిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లాకేంద్రానికి వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాజీ ఎమ్మెల్సీని పిలిచి ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు. ఆసిఫాబాద్‌లో పరిస్థితి ఎలాఉంది..? బీఆర్ ఎస్ నాయకులు జాయిన్ అయ్యారా..? అని వాకాబు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్సీ జాయిన్ అయ్యారని నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మెజార్టీ సాధించి పెడతానని సీఎంకు తెలిపారు.


సభావేదికపై ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. వేదికపై పార్టీ ముఖ్య నాయకులు


గిరిజన గ్రామం వడగల్‌పూర్ ఇదే..


రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు రాకపోకలకు ఉపయోగించే వాగు ఇదే..

అభివృద్ధికి దూరంగా వడగల్‌పూర్!

● గ్రామంలో రోడ్డు సౌకర్యం కరువు ● దశాబ్దాలుగా అటవీ ప్రాంతం నుంచే కాలిబాట.. ● తాగునీటికీ ఇబ్బందులు ● సమస్యలు పరిష్కరించాలంటున్న అంద్ తెగ గిరిజనుల ఆవేదన

ఉట్నూర్, మే2: దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా గిరిజన గ్రామాలు ఇంకా అభివృద్ధికి దూరంగానే ఉండిపోయాయి. ఉట్నూర్ మండలంలోని సాలెవాడ(కె) గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వడగల్‌పూర్ అభివృద్ధికి దూరంగా మగ్గిపోతోంది. ప్రతీ ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వస్తున్న ప్రజాప్రతినిధులు నాయకులు తమ సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని గిరిజన గ్రామాల ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. వడగల్పూర్ గ్రామానికి వెళ్లాలంటే సరైన రహదారి సౌకర్యం సైతం లేదు. దట్టమైన అటవీప్రాంతం నుంచి చిన్న కాలిబాటతో మాత్రమే గ్రామానికి చేరుకోవాల్సి వస్తోంది. 50 అంద్ తెగ గిరిజన కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలోని ప్రజలు పోడు వ్యవసాయంతో పాటు తమకు ఉన్న కొద్ది వ్యవసాయ భూములపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతియేటా వేసవి కాలంలో మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతుంటామని ఉన్న ఒక్కబోరు బావితోనే గ్రామం మొత్తం ఆధారపడతామని గిరిజనులు పేర్కొంటున్నారు. విద్య, వైద్య సౌకర్యాలు సైతం అంతంత మాత్రమే అందుబాటులో ఉన్నాయని అంటున్నారు. తమ ఊరి సమీపంలో ఉన్నవాగులో లభించే ఇసుక కోసం వస్తున్న ట్రాక్టర్లు నడవడంతో ఆ రోడ్డు పైనే తాము కూడా కాలినడకన వెళ్తున్నామని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో రహదారి సౌకర్యం లేక నాలుగు నెలలపాటు గ్రామస్థులందరూ గ్రామానికి పరిమితం అవుతారని అంటున్నారు. ఏవైనా వ్యాధులు సంభవిస్తే నాటు మందులు వాడుతామని గిరిజనులు తెలిపారు. ఇప్పటికైనా తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందించేలా అధికారులు కృషి చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆసిఫాబాద్ కలెక్టర్, ఎస్పీ

ఆసిఫాబాద్, మే 2: లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురు వారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్, హైదరాబాద్ నుంచి ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల పోలింగ్ నిర్వ హణ ఏర్పాట్లపై మాట్లాడారు. ఎన్నికల సమయంలో భారత ఎన్నికల సంఘం నిర్దే శించిన మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజక వర్గాలకు అదనపు బ్యాలెట్‌యూనిట్లు చేరుకున్నాయని ఈవీఎం, బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయా లన్నారు. విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిం చాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని సూచించారు. సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కె సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

హత్య కేసులో ఆరుగురికి జీవితఖైదు

ఆసిఫాబాద్‌రూరల్, మే 2: వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో భూతగాదా విషయంలో జంటహత్యలు చేసిన కేసులో ఆరుగురు నిందితులకు జీవితఖైదు విధిస్తూ జిల్లా సెషన్స్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ గురువారం తీర్పు చెప్పారు. వాంకిడి సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలప్రకారం.. జూన్21,2019రోజున భూతగాదాలను దృష్టిలోపెట్టుకొని తొడసం బొజ్జిరావు, సెడ్మకే గంగరాం, సెడ్మకే తెలంగ్ రావు, సెడ్మకే యశ్వంత్‌రావు, సెడ్మకే జంగు, తొడసం శారద పథకం ప్రకారం ఖిరిడి గ్రామశివారులో రాయి సిడాం శ్యాం రావు, అతనిభార్య రాయిసిడాం తారబాయిలను హత్య చేశారు. మృతుల కుమారుడు రాయి సిడాం విలాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలిసులు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేశారు. ఈ మేరకు పోలీసులు సాక్షులను కోర్టులో హాజరు పరుచగా పీపీలు జీవీఎస్ ప్రసాద్, జగన్ మోహన్‌రావు సాక్షులను విచారించారు. నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైఆరుగురికి జీవితఖైదుతో పాటు రూ.15వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులకు శిక్షపడేలా కృషిచేసిన డీఎస్పీ సదయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, కోర్టు లైజనింగ్ అధికారులు రాంసింగ్, పోశెట్టి, కోర్టుసిబ్బందిని ఎస్పీ సురేష్‌కుమార్ అభినందించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు: జీఎం

మందమర్రిటౌన్, మే 2: క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి కోసం సింగరేణి యాజమాన్యం సమ్మర్ క్రీడాక్యాంపులను నిర్వహిస్తుందని జీఎం మనోహర్ తెలిపారు. గురువారం సాయంత్రం సింగరేణి పాఠశాల మైదానంలో సమ్మర్ కోచింగ్‌కు హాజరై మాట్లాడారు. వేసవి సెలవులు ఉన్నందున విద్యార్థులు క్రీడాకారులు వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లో కోచింగ్ తీసుకుని రాణించాలన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడాసామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారులు రమేష్, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవి కుమార్, జనరల్ కెప్టెన్ చిన్నయ్య, గ్రౌండ్ ఇన్‌చార్జీ తిరుపతి,పీఈటీలు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ రుణం మంజూరు చేయాలి

శ్రీరాంపూర్, మే 2: సింగరేణి ఉద్యోగులకు సీఎంపీఎఫ్ రుణాలు మంజూరు చేయాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా అన్నారు.

ఏజెన్సీలో కల్తీ బీర్ల విక్రయాలు!

- మద్యం ప్రియుల ఆరోగ్యంతో చెలగాటం
- తమకు సంబంధం లేదంటున్న వైన్స్ నిర్వాహకులు

బజార్‌హత్నూర్, మే2: ఇచ్చోడ ఎక్సైజ్‌శాఖ పరిధిలోని వైన్సులలో కల్తీ బీర్లను విక్రయిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. బజార్‌హత్నూర్ మండలం పరిధిలోని వైన్సులో ఓ వినియోగదారుడు బుధవారం లైట్‌బీర్లను కొనుగోలు చేయగా అందులో ఒకటి కల్తీగా ఉండడాన్ని గుర్తించి వైన్స్ నిర్వాహకులు దృష్టికి తీసుకెళ్లాడు. వేరే బీరు బాటిల్ మార్చి ఇస్తామని అనడంతో నాసిరకమైన బీర్లు ఏ విధంగా విక్రయిస్తున్నారని సదరు వ్యక్తి నిలదీయ గా తాము డిపో నుంచి తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతామని, తమకు ఎటువంటి సంబంధం లేదన్నాడని నిర్వాహకుడు తెలిపారు. ఇటీవల ఈ సర్కిల్ పరిధిలోనే బీరు బాటిల్‌కు బైండింగ్ వైర్‌తో సీల్ వేసి ఉన్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఏజెన్సీ పరిధిలోనే నాసిరకం బీర్లు అమ్ముతున్నారనే వాదన ప్రజల్లో ప్రధానంగా వినిపిస్తోంది. తనిఖీలు నిర్వహించాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల బీర్లకు డిమాండ్ ఎక్కువగా పెరగడంతోనే ఈ విధంగా నాసీ రకమైన బీర్లు అమ్ముతున్నారనే వాదన వినిపిస్తోంది. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ అహ్మద్‌ను ఫోన్‌లో వివరణ కోరగా కల్తీ బీర్లు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని, ఇటువంటి ఘటనలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


నాసిరకంగా ఉన్న బీరు


బైండింగ్ వైర్‌తో సీలు వేసి ఉన్న బీరు బాటిల్

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో..
రాజీనామాల కలకలం


బీఆర్ఎస్‌కు రాజీనామా పత్రాన్ని చూపుతున్న నాయకులు

ఉట్నూర్, మే2: ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్‌లో గురువారం ఒకవైపు ఆత్మీయ సమ్మేళనంలో జరుగుతుండగా మరోవైపు పలువురు నాయకులు రాజీనామా చేయడం కలకలం రేపింది. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులతో పార్లమెంట్ అభ్యర్థి ఆత్రంసక్కు విజయం కోసం జిల్లా పార్టీ అధ్యక్షుడు జోగు రామన్న నేతృత్వంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకు ముందే ఉట్నూర్ మండల పార్టీ అధ్యక్షుడు కందుకూరి రమేఉష్, వైస్ ఎంపీపీ దావులే బాలాజి, మాజీ జడ్పీటీసీ వాఘ్మారే జగ్జీవన్, సీనియర్ నాయకురాలు జాదవ్‌సుమన్‌బాయి, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నారాయణ, జాదవ్ హరినాయక్, సీనియర్ నాయకులు ముకుంద్, కుటికల ఆశన్నలుమండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ స్వగృహంలో సమావేశమై పార్టీ అధ్యక్షుడు జోగురామన్నకు తమ రాజీనామాలను పంపించారు. ఈవిషయమై ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, పార్టీ అధ్యక్షుడు జోగురామన్నల సూచనల మేరకు ఉట్నూర్ ఎంపీపీ పంద్రజైవంత్‌రావు అసమ్మతి నాయకులు దగ్గరికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఖానాపూర్ ఇన్‌చార్జీ జాన్సన్‌నాయక్ తమను పట్టించుకోవడం లేదని, పార్టీ అధ్యక్షుడికి తెలియకుండానే ఉట్నూర్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినా కూడా నేరుగా తనకు విషయం తెలుపలేదని మండల పార్టీ అధ్యక్షుడు కందుకూరి రమేష్ విచారం వ్యక్తంచేశారు. ఇదే అదునుగా సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ సైతం ఖానాపూర్ ఇన్‌చార్జీ వైఖరి తమకు నచ్చడంలేదని అందుకే పార్టీని వీడుతున్నామని ప్రకటించడంతో చేసేదేమీ లేక ఎంపీపీ వెనుతిరిగారు. ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ఒక వైపు ఎన్నికలు సమీపిస్తుంటే నాయకులను కార్యకర్తలను విస్మరించడం సరైంది కాదని నాయకులు కార్యకర్తలు వెంటబెట్టుకుని పార్టీఅభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.


ఆంధ్రజ్యోతి


andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3 ; కనిష్ఠం 25.9

ఆదిలాబాద్ జిల్లా వార్తలు

5

శుక్రవారం 3 మే 2024





ఆదిలాబాద్, మే2 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు మాటల తూటాలతో స్వరం పెంచుతున్నారు. నిన్నమొన్నటి వరకు కొంత సైలెంట్‌గానే కనిపించిన జిల్లా రాజకీయాలు నామినేషన్ల ప్రక్రియ ముగియగానే ఒక్కసారిగా హీటెక్కుతున్నాయి. నేతలు పదునైనా విమర్శనాస్త్రాలతో ఢీ అంటే ఢీ అంటూ కాకపుట్టిస్తున్నారు. ఆదిలాబాద్ లోక్‌సభ బరిలో మొత్తం 12మంది అభ్యర్థులు ఉన్నా ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే రసవత్తరంగా ఎన్నికల పోరు సాగుతోంది. బీజేపీ లోక్‌సభ స్థానాన్ని మళ్లీ తన ఖాతాలో వేసుకునేందుకు ఎత్తుగడలు వేస్తోంది. నేతల వరుస వలసలతో కష్టాల్లో పడిన బీఆర్ఎస్ ఎలాగైనా పరువును నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకునేందుకు హస్తం పార్టీ హడావుడి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికలు జాతీయ పార్టీలకే కొంత అనుకూలమైన అధికారానికి దూరమైన బీఆర్ఎస్ బలపడేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పోలింగ్‌కు మరో 9రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు పార్టీలు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ గెలుపు ధీమాతోనే ముందుకెళుతున్నా ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారోనన్నదే రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే త్రిముఖపోటీలో ఎవరు గెలుస్తారో ఎవరు ఓడుతారో అనేది మరికొన్నాళ్ల పాటు వేచి చూడాల్సి ఉంది.

ఓట్ల చీలికపై ధీమా..

పార్లమెంట్ పరిధిలో మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీ కన్పిస్తోంది. దీంతో ఓట్ల చీలిక పైననే బీఆర్ఎస్ పార్టీ ధీమాతో కనిపిస్తోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ఆదివాసీలే కావడంతో ఎవరికి సొంత సామాజిక వర్గం మద్దతు దక్కుతుందో వారే గెలిచే అవకాశాలు ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్థుతం ఉన్న పరిస్థితుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య పోటాపోటీ కనిపిస్తోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల చీలికతో బీఆర్ఎస్ బయటపడే అవకాశాలు కూడా లేకపోలేదు. ఆసిఫాబాద్, బోథ్ నియోజక వర్గాలలో బలంగా కనిపిస్తున్న బీఆర్ఎస్‌కు ఆదివాసీల మద్దతు తోడైతే గెలుపు అవకాశాలు మెరుగుపడతాయి. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నేతలంతా కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో చేరిపోయారు. దీంతో పార్టీపై అభిమానం ఉన్న కార్యకర్తలు మాత్రమే మిగిలారు. వీరిపైననే బీఆర్ఎస్ భారీ ఆశలు పెట్టుకుంటుంది. అలాగే గతంలో చేసిన అభివృద్ధినే బలంగా నమ్ముకుంటుంది.

- మాటల తూటాలతో స్వరం పెంచుతున్న ఆయా పార్టీల అభ్యర్థులు
- నేతలు వెళ్లిపోయినా కార్యకర్తలే గెలిపిస్తారంటున్న కారు పార్టీ
- మోదీ జపంతో గట్టెక్కే ప్రయత్నం చేస్తున్న కమలం నేతలు
- అధికారం, అభివృద్ధి ఎజెండాగా ముందుకెళ్తున్న కాంగ్రెస్
- త్రిముఖ పోటీలో ఓటర్ల మద్దతు ఎవరికో..
- రసవత్తరంగా ఆయా పార్టీ నేతల ప్రచారం

మోదీ ఇమేజ్ గట్టెక్కించేనా?

2019 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఈసారి కూడా గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. గడిచిన ఐదేళ్లలో చెప్పుకొదగ్గ అభివృద్ధిని చేయలేకపోయినా మోదీ ఇమేజ్‌తో గట్టెక్కేందుకు ఎత్తుగడలు వేస్తోంది. జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అసలు పరిష్కారానికి నోచుకోని దీర్ఘకాలిక సమస్యలను బీజేపీ పట్టించుకోలేదన్న అపవాదులు వస్తున్నాయి. ముఖ్యంగా ఎరోడ్రమ్, ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్, కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన యూనివర్సిటీ లాంటి అంశాలలో బీజేపీ పూర్తిగా విఫలమైందనే చెప్పవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లోనే సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావ్‌ను పక్కన పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. గత ఐదేళ్లలోనే ఆశించినస్థాయిలో అభివృద్ధి చేయలేని బీజేపీ మళ్లీ సాధ్యం కాని హామీలతో ప్రచారాన్ని చుట్టేస్తోంది. కేవలం ప్రజల్లో ఉన్న మోదీ ఇమేజ్‌ను అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే మొదటి నుంచి పార్లమెంట్ పరిధిలో ఏ పార్టీ వరుసగా రెండవసారి గెలిచిన దాఖలాలు లేవు. పార్టీ అభ్యర్థికి సొంత సామాజికవర్గం మద్దతు అంతంత మాత్రంగానే కనిపిస్తున్న లంబాడా సామాజికవర్గం ఓటర్లమద్దతు కొంత అనుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది.

హస్తగతం కోసం ఆరాటం..

పదేళ్ల తర్వాత అధికారాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు ఆరాటపడుతోంది. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఖానాపూర్ నియోజకవర్గాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ మిగితా నియోజకవర్గాల్లో బలపడేందుకు ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెడుతోంది. ముఖ్యంగా అధికారం, అభివృద్ధి ఈ రెండు అంశాలనే ప్రధాన ఎజెండాగా ప్రచారంలో ముందుకెళ్తోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమంటూ చెప్పే ప్రయత్నం చేస్తోంది. మునుపెన్నడు లేని విధంగా ఆదివాసీ మహిళ అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపి గెలవాలన్న పట్టుతో కనిపిస్తోం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సెంటిమెంట్‌గా మారిన జిల్లాలో గెలుపుపై కాంగ్రెస్ ధీమాతో కనిపిస్తోంది. అసెంబ్లీడ ఎన్నికల్లో కొంత డీలాగా కనిపించినా కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటుంది. అధికారపార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్న నినాదంతో ముందుకెళ్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మంచి ఊపులో కనిపిస్తున్న కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలను సాధిస్తుందోనన్న చర్చ సాగుతోంది.



సంక్షిప్త సమాచారం

ఎన్నికల ప్రచారానికి 20 వాహనాలకే అనుమతి!

బోథ్, మే2: బోథ్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి కేవలం 20వాహనాలకు అనుమతులు ఉన్నాయని ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్‌కు 12 వాహనాలు, బీజేపీకి 8 వాహనాలకు అనుమతి ఉందని తెలిపారు. ప్రచారానికి కొన్నిపార్టీల వారు అనుమతిలేకుండా వాహనాలను వినియోగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు ఎన్నికల ప్రచారకార్యక్రమాలను సైతం ప్రభుత్వఅనుమతులు లేకుండానే ప్రచారం నిర్వహిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఉదయం అనుమతి తీసుకున్న గ్రామాలకు వెళ్లకుండా సాయంత్రం వెళ్తున్నారని నియోజకవర్గంలోని కొన్నిమండలాల్లో ఇష్టానుసారంగా రాజకీయపార్టీలు ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిసింది. అయితే ఎన్నికల ప్రచార సరళిపై ఎఫ్ఎస్‌టీఎస్‌టీ వారు పరిశీలిస్తున్న రాజకీయ పార్టీల వారి ఒత్తిళ్లతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి.

చలివేంద్రం ప్రారంభం

బోథ్, మే2: మండల కేంద్రంలో మాసం లక్ష్మీ వెల్ఫేర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రత వల్ల ఇబ్బందులు కావద్దన్న ఉద్దేశంతో ప్రజలు దాహర్తి తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు మాసం అనీల్ పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ సహాయ కార్యదర్శి పాలిక్ రమేష్ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లేడు శ్రీధర్, భువనగిరి రాజు, గణేష్, కొండ స్వామి, సుదర్శన్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

జేల, మే2: పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా వారు దరఖాస్తు చేసుకున్న రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ ఫలితాల కోసం ఎదురుచూడకుండా అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. ఫేయిల్ అయిన విద్యార్థులు పరీక్ష రుసుము ఆరు సబ్జెక్టులకు రూ.125, మూడు లేదా అంతకన్న తక్కువ సబ్జెక్టులకు రూ.110 పరీక్ష రుసుమును చెల్లించాలని సూచించారు. పరీక్ష జరిగే రెండురోజుల ముందు అపరాధరుసుము రూ.50తో కూడా పరీక్ష ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

ఓటును అస్త్రంగా వాడాలి

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ రేగుంట కేశవరమ్ మాదిగ

ఆదిలాబాద్ అర్బన్, మే 2: ఓటును అస్త్రంగా వాడాలని, మాదిగల పట్ల వివక్ష చూపుతున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ రేగుంట కేశవరమ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ గతంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ పదేళ్ల అధికారంలో ఉండి కూడా ఎస్సీ వర్గీకరణపై కమిషన్ వేసి నివేదిక వచ్చినా నిర్లక్ష్యం చేసి చేతులు దులుపుకుందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మాదిగలను అడుగడుగునా అణచివేసే కుట్రలు చేసినందున మాదిగల ఆగ్రహానికి రాజకీయంగా భూస్థాపితమైందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





గ్రామాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ రాజమోహన్

ఓటుహక్కుపై గోండి, మరాఠి, హిందీ భాషల్లో ప్రచారం

తలమడుగు, మే 2: ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులైన ప్రతీఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సుంకిడి, తలమడుగు, బరంపూర్, కుచ్లాపూర్, కజ్జర్ల, దేవాపూర్ తదితర గ్రామాల్లో ఓటుహక్కు వినియోగంపై మరాఠీ, హిందీ, గోండి తెలుగు తదితర భాషల్లో ఓటుహక్కు వినియోగంపై ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో మండలంలో ఎక్కువ మంది ఆదివాసులు గోండ్స్, మరాఠా తదితర భాషల వాలు ఉండడంతో వారికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించినట్లు తహసీల్దార్ రాజమోహన్ కోరారు. అదేవిధంగా ఓటుహక్కు కలిగిన ప్రతీఒక్కరు స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండలంలో 27650 మంది ఓటర్లకు 43పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ సాయంత్రం 6గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటరు మహాశేయులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వినోద్‌కుమార్, రెవెన్యూసిబ్బంది ఉన్నారు.

గంజాయి మొక్కల స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేందర్

గుడిహత్నూర్, మే2: మండలంలో నిషేధిత గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని మచ్చాపూర్‌కు చెందిన నైతం కృష్ణ తన జొన్నపంటలో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం రావడంతో గుడిహత్నూర్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ పోలీసు సిబ్బంది, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బందితో తనిఖీలు చేపట్టగా నైతం కృష్ణ చేనులో 207 గంజాయి మొక్కలు లభించాయని వాటిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వాటి విలువ 2లక్షల 7వేలు ఉంటుందని చెప్పారు. నిషేధిత గంజాయి పంట సాగు చేస్తున్న రైతు కృష్ణను అదుపులో తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు చేసిన విక్రయించిన కొనుగోలు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగుచేసిన రైతులకు రైతుబంధుతో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని వెల్లడించారు. సమావేశంలో ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించొద్దు: ఎంఈవో

బోథ్, మే2: విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు వివిధప్రాంతాల నుంచి తమ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు మధ్య దళారీలు రంగప్రవేశం చేస్తున్నారని, పాఠశాలలో అన్నివసతులు ఉన్నాయా లేవా అనేది చూడటంతోపాటు అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి భూమారెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అనుమతులు ఉన్న పాఠశాలలో చేర్పించినట్లయితే భవిష్యత్తులో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల దేశసరిహద్దుల్లో సైనికులుగా చేరేందుకు విద్యార్థులు ఎంపికైన తర్వాత ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉద్యోగం కోసం ఎంపికైన వారికి మిలటరీ అధికారులు ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివిన వివిధ పాఠశాలల్లోని బోనఫైడ్ సర్టిఫికెట్లు అందించాలని విద్యార్థులు కోరుతున్నట్లు దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గతంలో వివిధ పాఠశాలలో చదివి టీసీ లేకుండా నేరుగా ప్రైవేట్ పాఠశాలల్లో చేరి విద్యాభ్యాసం చేశారని, ఇప్పుడు ఉద్యోగాలకు ఎంపికైన వారు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వెల్లడించారు.

సెగలు కక్కుతున్న భానుడు

- నేరడిగొండలో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత
- మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా ప్రధాన కూడళ్లు
- బయటికి వచ్చేందుకు జంకతున్న జనం

ఆదిలాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భానుడు సెగలు కక్కుతున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. దీంతో జిల్లాలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 42.3 డిగ్రీలు కాగా, కనిష్ఠంగా 23.7 డిగ్రీలు నమోదయ్యాయి. అత్యధికంగా నేరడిగొండ మండలంలో 43.5, బీంపూర్ మండలం అర్లి (టి)లో 43.4, జైనథ్‌లో 42.9, సిరికొండలో 42.0, ఉట్నూర్‌లో 41.7, తలమడుగులో 41.0, తాంసిలో 40.8, బజార్‌హత్నూర్‌లో 40.2 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత రెండు రోజులుగా జిల్లావ్యాప్తంగా అన్నిచోట్ల 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా అధికారులు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దంటూ సూచిస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలకు అనుగుణంగానే కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా భారీగా పెరిగిపోతున్నాయి. జిల్లాఅంతటా 20 డిగ్రీలకు పైగానే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా భీంపూర్, నేరడిగొండ, బేల, జైనథ్ మండలాల్లోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం కనిపిస్తోంది. మండిపోతున్న ఎండలకు ఉపాధికూలీలు, రైతులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పగలంతా తీవ్రమైన ఎండల రాత్రంతా ఉక్కపోతతో జనం అవస్థల పాలవుతున్నారు. ఏ కొద్దిసేపు కరెంట్ సరఫరా నిలిచిపోయిన ఉక్కపోత నుంచి తట్టుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎండ వేడిమి నుంచి తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లను ఏర్పాటుచేసుకుని ఇళ్లలోనే సేదతీరుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పనులను ముగించుకుని ఇంటికే పరిమితమవుతున్నారు. ఎండల తీవ్రత ముమ్మందు మరింతగా ఉంటుందని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



అక్షితను సన్మానిస్తున్న దృశ్యం

జాతీయస్థాయిలో సాఫ్ట్‌బాల్ పోటీల్లో అడేగామ(కె) వాసికి బంగారు పతకం

ఇచ్చోడ, మే 2: జాతీయస్థాయి సౌత్ జోన్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మండలంలోని అడేగామ(కె) గ్రామానికి చెందిన అక్షిత బంగారు పతకం సాధించింది. ఈనెల 28, 29, 30 తేదీల్లో కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించిన పోటీల్లో తెలంగాణ జట్టులో ఆదిలాబాద్ జిల్లా తరఫున పోటీల్లో పాల్గొన్న అడేగామ(కె) గ్రామానికి చెందిన అక్షిత బంగారు పథకం సాధించడంతో గ్రామపంచాయతీ మాజీ సర్పంచి కళ్లెం అనిత సుభాష్ గురువారం ఆమెను సన్మానించారు. సన్మానంతోపాటు రూ.5వేల నగదును బహుమతిగా అందించారు. జాతీయస్థాయిలో బంగారు పథకాన్ని సాధించిన ధోని అక్షితను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సునిత, అంకిత తదితరులు పాల్గొన్నారు.



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎం ప్రవీణ్‌రెడ్డి

షెడ్యూల్ ప్రకారమే.. జొన్నలను మార్కెట్‌కు తీసుకురావాలి

ఇచ్చోడ, మే 2: నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే జొన్నలను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, ఏడీఎం శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఇచ్చోడ మార్కెట్ యార్డును వారు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు అవకాశం ఇవ్వకుండా నిర్ణించిన సమయంలో రైతులే నేరుగా తమ పంటలను మార్కెట్‌కు తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని కోరారు. రైతులకు పలుసూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు, మార్కెట్ యార్డు అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాలలో ఆరో తరగతి మెరిట్‌లిస్ట్ విడుదల

బజార్‌హత్నూర్, మే2: ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశపరీక్ష మెరిట్ లిస్ట్ ఫలితాలు గురువారం విడుదల అయ్యాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న జరిగిందని, అందుకు సంబంధించిన మెరిట్‌లిస్ట్ మాత్రమే విడుదలైందని పేర్కొన్నారు. రిజర్వేషన్, లోకల్ విద్యార్థుల సంఖ్యను బట్టి చివరి సెలక్షన్ లిస్టను త్వరలోనే ఏర్పాటుచేస్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు: ఎస్సై

ఇంద్రవెల్లి, మే 2: అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై దుబ్బాక సునీల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న పలు బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో టగ్రే లలిత కిరాణ షాపులో రూ.5250 విలువగల మద్యం దొరకగా స్వాధీనం చేసి దుకాణ నిర్వాహకురాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్ట్‌షాపులు అరికట్టడంతో యువత ముందుకురావాలని తమ గ్రామాల్లో ఎక్కడైన బెల్ట్‌షాపులు నిర్వహిస్తే పోలీసుల దృష్టికి తీసుకొస్తే దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న దర్శనాల మల్లేష్

'పార్లమెంట్‌స్థాయి సమావేశానికి హాజరుకావాలి'

ఆదిలాబాద్ అర్బన్, మే 2: పార్లమెంట్‌స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ కోరారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక యాదవ సంఘ భవనంలో ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు జె.వెంకటేశ్, ఉమ్మడి జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పార్టీ సభ్యులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు, సీనియర్ నాయకులు బండిదత్తాత్రి, జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు పూసంసచిన్, జిల్లాకమిటీ సభ్యురాలు ఆర్.మంజుల, నాయకులు లింగాల చిన్నన్న పాల్గొన్నారు.

అనాథశవానికి అంత్యక్రియలు చేసిన ప్రజలు

బోథ్, మే 2: ఆయన పేరు తప్ప ఏమీ తెలియదు.. 40 ఏళ్లుగా బోథ్ పట్టణంలో మంచి మెకానిక్‌గా పట్టణప్రజలకు సుపరిచితుడు. హైదరాబాద్ నుంచి బతుకుదెరువు నిమిత్తం బోథ్‌కు వచ్చి ఇక్కడే ఉండేవాడు. ఇటీవల అనారోగ్యం పాలైన పాండు బస్టాండ్ ప్రాంతంలోని ఓ భవనంపైన పడుకున్నది ఎవరికీ తెలియదు. ఆప్రాంతం అంతా దుర్వాసన రావడంతో అనుమానంతో వచ్చిన యువకులు బుధవారం రాత్రిపూటపైకి ఎక్కి చూడగా మృతదేహం కుళ్లిపోయి కనిపించింది. దీంతో స్థానికులు గ్రామ పంచాయతీ సహకారంతో మృతదేహానికి అంత్యక్రియలు చేసి శవాన్నీ పూడ్చారు.



మృతిచెందిన పాండు అంత్యక్రియలు జరుపుతున్న ప్రజలు